



# కరపత్రం

SINCE 2014

బుధవారం ఫిబ్రవరి 26 2025 సంపుటి :0 సంచిక : 135 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


# ఢిల్లీకి సీఎం రేవంత్..

## అట్నుంచి అటు కుంభమేళాకు వెళ్లే అవకాశం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇవాళ(మంగళవారం) సాయంత్రం 4 గంటలకు ఆయన ఢిల్లీకి బయల్దేరి వెళతారు. ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సమావేశం కానున్నారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టుల నిధులపై ప్రధానితో సీఎం చర్చించనున్నట్లు సమాచారం. ఇక.. ఢిల్లీ పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కుంభమేళాకు కూడా వెళ్లే అవకాశం ఉందని తెలిసింది.

వాస్తవానికి యూపీలో జరుగుతున్న కుంభమేళాకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డిని యూపీ సర్కార్ ఇప్పటికే ఆహ్వానించింది. ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య యూపీ నుంచి హైదరాబాద్ వచ్చి మరీ స్వయంగా రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసి కుంభమేళా ఆహ్వానాన్ని అందించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో ఉన్న ప్రయాగ వద్ద కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న సంగతి తెలిసిందే. నిన్నమొన్నటి దాకా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపిన సంగతి తెలిసిందే.



# గ్లోబల్ లైఫ్

## సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్:

హైదరాబాద్: హెల్త్ టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు హైదరాబాద్ వేదికగా బయో ఆసియా సదస్సు-2025 జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు.

మిగతాది 2లో

# నల్గొండ జిల్లాలో మహాశివరాత్రి మరుసటి రోజు కూడా సెలవు




మిగతాది 2లో

నల్గొండ: ఫిబ్రవరి 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిమిత్తం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, కార్యాలయాలకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సెలవు ప్రకటించారు.

నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఈ కేంద్రాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలకు 27న స్థానికంగా సెలవిచ్చేశారు.

# చిన్నారులను హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

చైతన్యపురి ఠాణా పరిధిలో చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు.



మిగతాది 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే..

# మేమే తేలుస్తాం



తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. కేసును సీబీఐకి అప్పగిస్తే.. తామే తేలుస్తామని అన్నారు.


మిగతాది 2లో

# హైదరాబాద్ లో పిల్లలను అమ్మే గుజరాత్ ముఠా

## గుట్టురట్టు : అక్కడ కిడ్నాప్ చేసి ఇక్కడ అమ్మకం

హైదరాబాద్ లో చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాను అరెస్ట్ చేశారు పోలీసులు. జాయింట్ ఆపరేషన్ చేసిన మల్కాజ్గిరి ఎస్ఓటీ, చైతన్యపురి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పిల్లలను అమ్మినోళ్లతో పారు కొనుగోలు చేసిన 11 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు పోలీసులు. నలుగురు సభ్యులు ఉన్న ముఠా అప్పుడే పుట్టిన పిల్లలను గుజరాత్ నుండి తీసుకొచ్చి ఏపీ, తెలంగాణలో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు పోలీసులు.


ఈ ముఠా ఆడ శిశువును రూ. 2. 5 లక్షలకు, మగ శిశువును రూ. 4. 5 లక్షలకు విక్రయిస్తున్నారని.. పిల్లల్ని కొనుగోలు చేసిన దంపతులని సైతం నిందితులుగా చేర్చి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు వందనతో కృష్ణవేణికి సోషల్ మీడియాలో పరిచయం అయ్యిందని.. గుజరాత్ నుండి పిల్లలను సప్లై చేసేందుకు వందనతో కృష్ణవేణి ఒప్పందం చేసుకుందని తెలిపారు పోలీసులు.



మిగతాది 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ముగిసిన ప్రచారం..

# 27న పోలింగ్



గురువారం ( ఫిబ్రవరి 27 ) పట్టభద్రుల, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్- ఆదిలాబాద్ - మెదక్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి, నల్గొండ- ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఇవాళ ( ఫిబ్రవరి 25 ) సాయంత్రం 4 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఆయా జిల్లాల్లో మద్యం షాపులు మూతపడ్డాయి. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్న ఈ పోలింగ్ కి ఇప్పటికే అని ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు.

నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ కేంద్రాలు:

పట్టభద్రుల, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది ఎన్నికల సంఘం.

93 కామన్ పోలింగ్ స్టేషన్లు( టీచర్స్ అండ్ గ్రాడ్యుయేట్స్ ),

406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు,

181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు,

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 210 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు

జగిత్యాల జిల్లాలో పోలింగ్ కేంద్రాలు: 51

కరీంనగర్ జిల్లాలో : 85

రాజన్న సిరిసిల్ల : 28

పెద్దపల్లి : 36

హనుమకొండ, సిద్ధిపేట, భూపాలపల్లి జిల్లాలో మరో 10 కేంద్రాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు: 65

జగిత్యాల జిల్లాలో: 20

పెద్దపల్లి జిల్లాలో: 14

కరీంనగర్ : 18

రాజన్న సిరిసిల్ల -13

హనుమకొండ, సిద్ధిపేట, భూపాలపల్లి జిల్లాలో మరో 9 కేంద్రాలు



# సంపాదకీయం

## రాష్ట్రాలన్నీ తమిళనాడు వైపేనా?

ఒక రాష్ట్రం మరో రాష్ట్రానికి ఆదర్శం అవ్వటం ఇప్పుడున్న పోటీ రాజకీయాల్లో అంత సులువు కాదు. దేశవిదేశీ పెట్టుబడులను ఆకర్షించటంలో రాష్ట్రాల మధ్య పోటీ ఇంతా అంతా అని చెప్పలేం. గతం తాలూకు ఘనతల గురించి చెప్పుకునేటప్పుడు కూడా ఒకమెట్టు పైనే ఉండేట్లుగా ప్రతి రాష్ట్రమూ ప్రయత్నిస్తుంది. ఇక తమ గడ్డ మీద వ్యాపార అనుకూలతల గురించి, వాటిని అద్భుతంగా ప్రోత్సహించే తమ ప్రభుత్వ విధానాల గురించి ఏ రాష్ట్రమైనా సొంత గొప్పలు చెప్పుకుంటుందే తప్ప మరో రాష్ట్రంపై ప్రశంసా ప్రవచనాలు పలకదు. ఇదంతా ఆరోగ్యకరమైన పోటీనే అనుకుందాం! ప్రచారంలో ముందుండి పెట్టుబడులను ఆకర్షించటం సహజమే అనుకుందాం! కానీ దీనికి భిన్నంగా ఒక రాష్ట్రం ఇప్పుడు అందరికీ ఆదర్శప్రాయమైపోయింది. ఇటీవల అందరూ ఆ రాష్ట్రం వైపే చూస్తున్నారు. దాన్నే అనుకరించాలని ప్రయత్నిస్తున్నారు.

విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంపై 100 ఏళ్ల క్రితమే ఒక చరిత్ర సృష్టించిన తమిళనాడు ఇప్పటికీ ఏదోరకంగా ఆ ఒరవడిని కొనసాగిస్తూనే ఉంది. పెద్ద రాష్ట్రాల్లో ఎక్కడాలేని విధంగా దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి 69 శాతం రిజర్వేషన్లను (బీసీ%-%30 శాతం, ఎంబీసీ%-%20 శాతం, ఎస్సీ%-%18శాతం, ఎస్టీ%-%1శాతం) అమలుపరుస్తూ ఉండటమే దీనికి నిదర్శం. ఆ అంకెలకు దగ్గరగా ఉండాలనే రాష్ట్రాలకు ఇప్పుడు తమిళనాడు ఆదర్శంగా మారింది. ఎక్కువ శాతం రిజర్వేషన్లను అమలుపరచటమే కాకుండా వాటిని సర్వోన్నత న్యాయస్థానం సమీక్షకు దూరంగా.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టించటంలో కూడా తమిళనాడు సఫలమైంది. మరాఠాలకు రిజర్వేషన్లను (విద్య%-%12 శాతం, ఉద్యోగాలు%-%13శాతం) కల్పించటానికి మహారాష్ట్ర చేసిన ప్రయత్నాలకూ, 2023లో కులగణన జరిపి బిహార్ చేపట్టిన చర్యలకూ తమిళ రిజర్వేషన్లే ప్రేరణ. కులగణనకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, వందల కోట్లు ఖర్చుపెట్టి, కులాల జనాభాతో పాటు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక వివరాలు సేకరించిన అనంతరం రిజర్వేషన్లను (65శాతం) పెంచుతూ బిహార్‌లో చట్టం చేసినా హైకోర్టు కొట్టివేసింది. సుప్రీంకోర్టుకు ఎక్కినా ఊరట దక్కలేదు. ఆర్థికంగా బలహీన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) కేంద్ర ప్రభుత్వం కల్పించిన 10శాతం రిజర్వేషన్లతో.. సుప్రీంకోర్టు గతంలో నిర్దేశించిన 50శాతం రిజర్వేషన్ల పరిమితికి అడ్డంకి తొలగిపోయిందనే వాదనకూ ఆమోదం లభించలేదు. రిజర్వేషన్లు 50 శాతానికి మించి పెంచటానికి చాలా రాష్ట్రాల్లో చేసిన ప్రయత్నాలకు ఏదో ఒక స్థాయిలో న్యాయస్థానాలు నిలువరించాయి. మహారాష్ట్ర, బిహార్‌తో పాటు రాజస్థాన్, హర్యాణ, జార?ండ్, ఛత్తీస్‌గఢ్‌లు ఈ పరిస్థితిని ఎదుర్కొన్నాయి. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు కల్పించిన రక్షణతో ఈశాన్య రాష్ట్రాలు మాత్రం 50 శాతానికి మించి రిజర్వేషన్లను పెంచుకోగలిగాయి.

1992లో ఇచ్చిన మండల్ తీర్పును సుప్రీంకోర్టు పునఃసమీక్షించనంత వరకూ రిజర్వేషన్లను 50 శాతాన్ని దాటించటం సాధ్యం కాదు. 69 శాతం రిజర్వేషన్ల పరిరక్షణకు తమిళనాడు ప్రభుత్వం 1994లో తీసుకువచ్చిన చట్టాన్ని రాజ్యాంగం తొమ్మిదో షెడ్యూల్లో పెట్టటం ఆనాటి రాజకీయ పరిస్థితుల్లో మాత్రమే సాధ్యమైంది. పీవీ నరసింహారావు నేతృత్వంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నాడీఎంకే మద్దతుపై ఆధారపడి ఉంది. 1991 ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీచేసి 39 లోక్‌సభ స్థానాల్లోనూ గెలిచాయి. అదొక అసాధారణ రాజకీయ సన్నివేశం. అందుకే తమిళనాడు ఒత్తిడి ఫలించింది. ఆ తర్వాత అలాంటి ఒత్తిడి కేంద్రానికి ఎదురుకాలేదు. బిహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం కూడా 65 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తీసుకొచ్చిన చట్టాలను తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టించలేకపోయింది. ఇక 9వ షెడ్యూల్‌లో పెట్టినంత మాత్రాన సుప్రీంకోర్టు నుంచి రక్షణ ఉంటుందని చెప్పటానికి వీల్లేదు. 2007లో ఇచ్చిన తీర్పులోనే సుప్రీంకోర్టు ఆ విషయాన్ని స్పష్టంచేసింది. రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి విరుద్ధంగా ఉన్న చట్టాలను 9వ షెడ్యూల్‌లో పెట్టినప్పటికీ న్యాయసమీక్ష నుంచి మినహాయింపు లభించదని తేల్చి చెప్పింది. ఆ తీర్పు తర్వాత తమిళనాడు రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్ ఇంకా సుప్రీంకోర్టులో పెండింగులోనే ఉంది. అందుకే తమిళనాడు రిజర్వేషన్లపై వివాదాన్ని ముగిసిన అధ్యాయంగానూ భావించలేం.

ఇప్పటివరకూ జరిగిన పరిణామాలను సమగ్ర దృక్పథం నుంచి చూస్తే రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచటానికి మామూలు స్థాయి కసరత్తు సరిపోదు. అసాధారణరీతిలో రాజకీయంగా ఏకాభిప్రాయం అందుకు అవసరం. ఇప్పుడున్న పరిస్థితుల్లో అది సాధ్యమవుతుందనీ చెప్పలేం. దేశవ్యాప్త కులగణన కోసం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని ఆమోదించి కిందటి లోక్‌సభ ఎన్నికల్లో దాన్నే ప్రధాన అంశంగా చేసుకుని పోరాడినా అనుకున్న ఫలితాలను సాధించలేదు. బీజేపీ నేతృత్వంలోని పాలకకూటమి నుంచి కులగణనపై ఇంతవరకూ సానుకూల ప్రకటన వెలువవడలేదు. అసలు ఆ కూటమి అత్యున్నత స్థాయి సమావేశాల్లో దాన్నొక ముఖ్య అంశంగా పరిగణించి చర్చించిన దాఖలాల్లేవు.

రిజర్వేషన్లను రాజకీయ లాభనష్టాల ఎత్తుగడల్లో భాగంగా మార్చటంలో పార్టీలన్నిటి పాత్రా ఉంది. బీసీలను వర్గీకరించటానికి నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ ఇచ్చిన నివేదిక గురించి కేంద్రం ఇప్పటివరకూ ఒక్కమాట మాట్లాడలేదు. ఏళ్లు గడుస్తున్నా అందులో ఏముందో బహిరంగం చేయటానికి బీజేపీకి రాజకీయ అనుకూలత కనపడటం లేదు. ఆర్థికంగా తీవ్రమార్పులకు లోనవుతున్న సమాజంలో కులాల వెనుకబాటుతనం, కులాలమధ్య అసమానతల గురించి ఎప్పుడో ఏర్పరుచుకున్న కొన్ని భావాలను మార్చుకోవాల్సి ఉంటుంది. బీసీ వర్గంలో ఉన్న కొన్ని కులాలే అధిక లబ్ధిని పొందాయి. మొన్నటి బిహార్ కులగణనలో అదే తేలింది. తమిళనాడు మొదటి బీసీ కమిషన్ కూడా ఈ విషయాన్ని 1971లోనే చాలా స్పష్టంగా వెల్లడించింది. బీసీల్లోని 11 శాతం కులాలు 37శాతం నాన్‌గజిటెడ్, 48శాతం గజిటెడ్ పోస్టులనూ 47శాతం ఇంజనీరింగ్, 34శాతం మెడికల్ సీట్లనూ, 34శాతం స్కాలర్‌షిప్‌లనూ దక్కించుకున్నట్లు కమిషన్ ఛైర్మన్ సత్తనాథన్ స్పష్టంచేశారు. ఇటువంటి గుత్తాధిపత్యాన్ని నిరోధించటానికి ఏడాదికి రూ.9000 ఆదాయం దాటని వారికే బీసీ రిజర్వేషన్లు ఉండాలని ప్రతిపాదించారు. ఆనాటి కరుణానిధి ప్రభుత్వం ఆ సిఫార్సును పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత వచ్చిన ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం 1979లో ఆ సిఫార్సుని అమల్లోకి తెచ్చింది. డీఎంకే ప్రభుత్వం దీన్నొక రాజకీయ అంశంగా మార్చి అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకేను ఓడించింది. దీంతో ఎంజీఆర్ ఆదాయ పరిమితి జీవోను ఉపసంహరించుకుని డీఎంకేని రాజకీయంగా దెబ్బతీయటంలో భాగంగా రిజర్వేషన్లను ఒక్కసారిగా 49శాతం నుంచి 69శాతం పెంచేశారు. సత్తనాథన్ కమిషన్ 33శాతం రిజర్వేషన్లను బీసీలకు ప్రతిపాదిస్తే డీఎంకే ప్రభుత్వం 31 శాతానికే పరిమితం చేసింది. మొత్తంగా రిజర్వేషన్లను 49 శాతానికి దాటకుండా చూసింది. కానీ 1980 నాటి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిజర్వేషన్ల శాతాన్ని ఎక్కడికో తీసుకెళ్లాయి. కమిషన్ తాజా అధ్యయనం లేకుండా, గణాంకాలతో అవసరాన్ని నిరూపించకుండా రిజర్వేషన్లను తమిళనాడులో అకస్మాత్తుగా పెంచారు. కారణమేదైనా ఒకసారి పెంచిన తర్వాత రిజర్వేషన్లను తగ్గించటం చాలాకష్టం.

యాభై శాతం రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు గీసిన లక్షణరేఖను దాటాలంటే స్వయంగా సుప్రీంకోర్టే దాన్ని చెరపివేయాలి. అది సాధ్యంకానప్పుడు పార్లమెంటే ఆ రేఖ విషయంలో ఒక విధానాన్ని రూపొందించాలి. ఈ రెండిటిలో ఏదో ఒకటి జరగకుండా అడుగుముందుకు పడదు. మండల్ తీర్పును తొమ్మిదిమంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చింది. ఆ తీర్పుని సమీక్షించి మార్పులు చేయాలంటే ఇంకా పెద్ద ధర్మాసనం ఏర్పాటుకావాలి. మరాఠా

## హైదరాబాద్ లో పిల్లలను అమ్మే గుజరాత్ ముఠా గుట్టురట్టు : అక్కడ కిడ్నాప్ చేసి ఇక్కడ అమ్మకం

మొదటిపేజీ తరువాయి

గుజరాత్ నుండి తీసుకొచ్చిన పిల్లలను హైదరాబాద్, ఏపీలో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. గుజరాత్ కి చెందిన వందన కృష్ణవేణి, దీప్తిలతో కలిసి ఈ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు.అప్పుడే పుట్టిన పిల్లలను కిడ్నాప్ చేసి తీసుకొస్తున్నట్లు అనుమాణిస్తున్నామని.. మూడు, నాలుగు రోజుల పిల్లల్ని వీళ్ళు టార్గెట్ గా చేసుకుంటున్నట్లు గుర్తించామని అన్నారు. గుజరాత్ నుండి పలువురు ఏజెంట్ల ద్వారా పిల్లలను హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు పోలీసులు. ఈ ముఠా నుండి పిల్లలను ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట్ పవన్, భార్య రమ శ్రావణి కొనుగోలు చేశారని అన్నారు పోలీసులు.

ఇద్దరు దంపతులు అరెస్ట్:

ఈ ముఠా నుండి శిశువును కొనుగోలు చేసిన దంపతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు పోలీసులు. మూడు నాలుగు రోజుల వయసున్న పిల్లలను గుజరాత్ నుండి హైదరాబాదుకి వివిధ మార్గాల ద్వారా తరలిస్తున్నారని.. ఫేక్ డాక్యుమెంట్లు, ఫేక్ ఆధార్ కార్డులు ,ఫేక్ బర్త్ సర్టిఫికెట్లు సృష్టించి లక్షల రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారని అన్నారు పోలీసులు. ఇందులో కీలక నిందితురాలుగా ఉన్న కృష్ణవేణిపై గతంలో గోపాలపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయ్యిందని.. గతంలో కూడా ఇలాగే పిల్లల అమ్మకాలు చేస్తూ పోలీసులకు పట్టుబడిందని అన్నారు పోలీసులు. పిల్లని అడాప్ట్ చేసుకోవాలంటే చట్ట ప్రకారమే వెళ్లాలని.. చట్టాన్ని ఉల్లంఘించి అడ్డదారుల్లో

## మాదకద్రవ్యాల మాఫియాపై.. ఆప్ 'బుల్డోజర్' చర్యలు!



మాదకద్రవ్యాల మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకుంటున్న పంజాబ్‌లోని 'ఆప్' ప్రభుత్వం.. నిందితులపై 'బుల్డోజర్'ను ప్రయోగించింది.

చండీగఢ్: వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఆస్తులు ధ్వంసం చేసేందుకు పలు రాష్ట్రాలు 'బుల్డోజర్'ను ప్రయోగించి వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పంజాబ్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. మాదకద్రవ్యాల మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకుంటున్న అక్కడి 'ఆప్' ప్రభుత్వం.. నిందితులపై 'బుల్డోజర్'ను ప్రయోగించింది. నిందితులు అక్రమంగా నిర్మించిన ఇళ్లను నేలమట్టం చేయడంతోపాటు వారి వాహనాలనూ స్వాధీనం చేసుకునే పనిలో నిమగ్నమైంది.

తాల్వాండీ గ్రామానికి చెందిన సోనూ అనే వ్యక్తి మూడేళ్లుగా ఇందులో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇతడిపై ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. చర్యలకు ఉపక్రమించిన పంజాబ్ పోలీసులు అక్రమంగా నిర్మించిన అతడి ఇంటిని నేలమట్టం చేశారు. లుధియానాకు చెందిన రాహుల్ హన్స్ కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో ఇటీవల అరెస్టయ్యాడు. ఇతడి విలాసవంతమైన భవంతిని కూడా అధికారులు కూల్చివేశారు. ఈ చర్యలపై పోలీసు ఉన్నతాధికారులు స్పందిస్తూ.. మాదకద్రవ్యాలను విక్రయించగా వచ్చిన సొమ్ముతోనే ఈ ఇళ్లను నిర్మించినట్లు గుర్తించామన్నారు. వారి వాహనాలను కూడా సీజ్ చేస్తున్నామని చెప్పారు. కేవలం లుధియానా కమిషనరేట్ పరిధిలోనే దాదాపు 78 మంది డ్రగ్స్ పెడ్లర్లను గుర్తించామని, రానున్న రోజుల్లో వారికీ ఇటువంటి చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాదకద్రవ్యరహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం.. ఇటీవల అనేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా గతవారం నలుగురు డ్రగ్ స్మగ్లర్లను అరెస్టు చేసిన పోలీసులు.. 5కిలోలకుపైగా హెరాయిన్‌ను పట్టుకున్నారు. మరోవైపు బాధితులకు పునరావాసం కల్పించడంతోపాటు అవసరమైన చోట డీఅడిక్షన్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలాఉంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం చేపట్టిన 'బుల్డోజర్' చర్యలు గతంలో తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

## అందులో 'టీ' అంటే ట్రంప్ కాదనే విషయాన్ని మోదీ గుర్తుచేయాలి: కాంగ్రెస్



పరస్పర సుంకాలనేవి అంతర్జాతీయ వాణిజ్య సూత్రాలకు విరుద్ధమని, WTOýË T అంటే ట్రంప్ కాదనే విషయాన్ని తన స్నేహితుడికి గుర్తుచేయలంటూ ప్రధాని మోదీకి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సవాల్ విసిరారు.

దిల్లీ: కెనడా, మెక్సికో, చైనా, భారత్ సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరారు. ప్రపంచ దేశాలు పరస్పర సుంకాలు విధించుకోవడం అనేది అంతర్జాతీయ వాణిజ్య సూత్రాలకు పూర్తి విరుద్ధమని అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (ఔూ)లో ు అంటే ట్రంప్ కాదనే విషయాన్ని మోదీ తన స్నేహితుడు ట్రంప్‌నకు గుర్తు చేయాలని సవాల్ చేశారు. అమెరికా విధిస్తున్న పరస్పర సుంకాలపై మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఐదు ప్రశ్నలు వేశారు.

1.అమెరికా నుంచి దిగుమతులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో శ్రామికశక్తిలో 45.76 శాతంగా ఉన్న రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది?

2. రైతులకు మద్దతును అందించడానికి కనీస మద్దతు ధర (మీూా) చట్టబద్ధతలో మార్పులను ప్రభుత్వం ఇప్పుడైనా పరిశీలిస్తుందా?

1984 నాటి అల్లర్ల కేసులో మాజీ ఎంపీ సజ్జన్‌కు జీవిత ఖైదు

3. అమెరికా నుంచి దిగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ డంపింగ్ యార్డ్‌గా మారకుండా నిరోధించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది?

4. విదేశీ ఉత్పత్తుల నుండి పెరిగిన పోటీ కారణంగా ప్రభావితమయ్యే (ఎంఎస్ఎంఈ)MSME రంగాన్ని రక్షించడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికలు చేస్తోంది?

5. భారత జీడీపీపై పరస్పర సుంకాల ప్రభావం ఏమిటి?

తమ దిగుమతులపై సుంకాలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు (ఖుతీఅటటం) విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు. అమెరికా దిగుమతులపై ఏ దేశాలు సుంకాలు వసూలు చేసినా తిరిగి ఆయా దేశాలపై సుంకాలు వసూలు చేస్తామని అన్నారు. అలాగని ఎక్కువ తక్కువ కాకుండా.. ఆయా దేశాలు మాకు ఎంత సుంకం విధిస్తుందో దానికి తగ్గట్లే తాము విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది వాణిజ్య యుద్ధం కాదని అన్నారు. ఇక, ఈ పరస్పర పన్నుల విధానంలో భారత్‌కు ఎలాంటి మినహాయింపు లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఆయన ఈ విషయంపై స్పష్టతనిచ్చారు.

# గ్లోబల్ లైఫ్

## సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్:

మొదటిపేజీ తరువాయి

ఈ రంగానికి సంబంధించి నగరంలో గొప్ప నిపుణులున్నారన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ రాబోతున్నాయని.. భారత్‌లోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా నగరం మారిందన్నారు.

"హైదరాబాద్‌ను సరికొత్త ఆవిష్కరణల కేంద్రంగా మారుస్తాం. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యం. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. లైఫ్ సైన్సెస్ రంగంలో క్వీన్స్ లాండ్ యూనివర్సిటీకి మంచి పేరుంది. విదేశీ వర్సిటీల నిపుణులు.. ఫార్మా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోంది. ఏఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారుతున్నాయి. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోంది. మా ప్రభుత్వ విధానాలు చూసి అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయి. దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారింది. ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో మిగతా రాష్ట్రాలకంటే ముందున్నాం. హైదరాబాద్‌కు వచ్చే కంపెనీల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయి" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## నల్గొండ జిల్లాలో మహాశివరాత్రి మరుసటి రోజు కూడా సెలవు

మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరి 27న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటలు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి గురువారం సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు మహాశివరాత్రి మరుసటి రోజు.. అంటే ఫిబ్రవరి 27న జరగనున్నాయి. ఇవాల్టితో (మంగళవారం) ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని బరిలో నిలపగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ తటస్థంగా ఉన్నాయి. దీంతో రాజకీయ పార్టీల ప్రమేయం కంటే, ఉపాధ్యాయ సంఘాల మధ్యే పోటీ ఎక్కువగా ఉంది.

సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి యూటీఎఫ్ నుంచి బరిలో ఉండగా, పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్టీయూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ-టీఎస్ నుంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీజేపీ నుంచి పులి సర్వోత్తమ్‌రెడ్డి, బీసీ సంఘాల మద్దతుతో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సహా 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దీంతో ఉపాధ్యాయ సంఘాలు పోటాపోటీగా వ్యూహాలు అమలు చేస్తున్నాయి.

## చిన్నారులను హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్‌గిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు. నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నారులు రక్షించి, 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితులు కోలాక కృష్ణవేణి, దీప్తి, గౌతం సావిత్రి దేవి, శ్రవణ్‌కుమార్, ఆమ్ గోత్ శారదా, సంపత్‌కుమార్‌గా గుర్తించారు. పిల్లల్ని కొనుగోలు చేసిన నాగ వెంకట పవన్ భగవాన్, రమా శ్రావణి, వినయ్ కుమార్, స్వాతి, రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 11 ఫోన్లు, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరు రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్నారులను విక్రయించినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే.. మేమే తేలుస్తాం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వేయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోడీని తిడుతున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేస్తే తామెందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి లేనిపోని ఆరోపణలు చేసి స్థాయిని దిగజార్చుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కేసు సీబీఐకి ఇవ్వండి.. నిగ్గు తేలుస్తాం

అధికారంలోకి రాకముందు పలు అంశాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నేతలు, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని అన్నారు. సినిమా నటులు, జడ్జీలు, మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా వదిలి పెట్టలేదని అన్నారు. కేసును సీబీఐకి అప్పగిస్తే.. నిజాలు నిగ్గు తేలుస్తామని మాట్లాడారు.

## వాగులో మట్టి రోడ్డేసి.. అనధికారికంగా టోల్ వసూళ్లు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగులో.. ముత్తారం మండలం ఓడేడుకు చెందిన కొంతమంది మట్టిరోడ్డు నిర్మించి రాకపోకలు సాగించే వాహనాల నుంచి టోల్ వసూలు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ నుంచి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు వెళ్లడానికి ఇది దగ్గరి దారి కావడంతో రోజూ ఈ మార్గం గుండా సుమారు 600లకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. నిత్యం వీటి నుంచి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు అక్రమార్కులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెండు నెలల నుంచి ఈ దందా సాగుతోంది. దీనిపై గర్మిళ్లపల్లి వాసులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో సమీప కుందనపల్లికి చెందిన పొన్నం భిక్షపతి హైకోర్టును ఆశ్రయించారు. ఈ రహదారికి అనుమతులు లేవని.. అక్రమ టోల్ వసూళ్లపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మి చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఫిబ్రవరి 26 2025

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన

# శ్రీ బోలెనాథ్ కర్బాల దేవస్థానం

ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి

- సోమవారం మొదలు మూడు రోజుల పాటు ఉత్సవాలు
- దీపాల కాంతులు, ప్రత్యేక పూల అలంకరణలో ఆలయం
- రాత్రిపూట జాగరణ భజన సంకీర్తనలు
- భారీ శివలింగానికి పంచామృత అభిషేకాలు

హిందువులు ఆరాధ్యంగా పూజించే పరమశివునికి ఉపవాసాలు జాగరణలతో భజన సంకీర్తనలు చేస్తూ అతి ప్రధానమైన పూజ మహాశివరాత్రి పర్వదినం.శివరాత్రి పర్వదిన ఉత్సవాలకు అన్ని శివాలయాలు ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి.ఆలయ కమిటీలు గత రెండు రోజులుగా ప్రత్యేక దీపాలంకరణ పచ్చని చలవ





సొంతి మోహన్ యోగి భోలేనాథ్ కర్బల్ ఆలయ వ్యవస్థాపకులు

బంధులు పూల అలంకరణ చేసి ఏర్పాట్లను చేశారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో శ్రీ బోలేనాథ్ కర్వాల్ ఆలయం లో అతి పెద్ద శివలింగం శివపార్వతుల సమూహం తో కూడిన పెద్దపెద్ద ప్రతిమలకు అలంకరణ చేసి మహాశివరాత్రి ఏర్పాట్లలో భాగంగా ఆలయంలో చక్కటి పూలాలంకరణ, చలువ పందిల్లు, విద్యుత్ కాంతుల ఏర్పాటుచేసి మూడు రోజులపాటు ఉత్సవాలను



జరిపేందుకు అన్ని సిద్ధం చేసి ఉంచారు. ఈ ఆలయానికి ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ ,కరీంనగర్ జిల్లాల నుండి భారీగా భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా సొంతి మెహన్ యోగి ఫౌండేషన్ నూతనంగా ప్రారంభోత్సవం చేయనున్న సొంతి మోహన్ యోగీ ఫౌండేషన్ ముఖ్యసిద్ధాంతాలు వ్యక్తం చేస్తు అనాధాపిల్లలకు విద్య వైద్యం భోజనంతో పాటు యోగ శిక్షణతో పిల్లలకు మెరుగు అయినటువంటి భవిషత్తుని ఇవ్వడమే మా ముఖ్య సిద్ధాంతమన్నారు. అలాగే గత కొన్ని రోజుల నుండి ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోలెనాథ్ కర్బల వ్యవస్థాపాకులు పెర్కోన్నారు.

## జమలాపురం శివాలయానికి ప్రత్యేక ఆహ్వానం

ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-



జమాలాపురం క్షేత్రంలో వచ్చే నెల 7వతేదీన శ్రీవెంకటేశ్వర స్వామి వారి శిఖర ప్రతిష్ఠ, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ తుళ్లూరు కోటేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు.ఎంపీ రవిచంద్రను మంగళవారం ఖమ్మంలో కోటేశ్వరరావు కలిసి ఆహ్వానిస్తూ,ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో వచ్చే నెల (మార్చి) 7వతేదీ ఉదయం 8:37 గంటలకు శిఖర ప్రతిష్ఠ, ప్రారంభోత్సవం,ఆ తర్వాత 11:07గంటలకు శ్రీవారి శాంతి కళ్యాణోత్సవం,అది జరిగిన వెంటనే భక్తులకు మహా అన్నదానం ఉంటుందని, సాయంత్రం 6గంటలకు గ్రామోత్సవం జరుగుతుందని వివరించారు.ఈ పుణ్య కార్యానికి తప్పకుండా హాజరు కావలసిందిగా కోటేశ్వరరావు కోరగా,అందుకు ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.

## నాయకన్ గూడెం రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి పొంగులేటి సూచన

కూసుమంచి కరపత్రం ప్రతినిధి:

కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాయకన్ గూడెం గ్రామం నుంచి మిరపతోటకు కూలీలతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను అదే ప్రాంతంలో అతివేగంగా వస్తున్న ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వగా.... మరో పది మందికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి పొంగులేటి సూచించారు. ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

# కోరుట్ల లో శ్రీనివాసుల కలం దానం

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి.

- పేరులో ఏమున్నది పెన్నిధి అనేది ఒక సామెత
- పేరులోనే ఉన్నది "పెన్ను"ది

ఈరోజు కోరుట్ల పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల లో చదివే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు "శ్రీనివాసుల" నామముగల కోరుట్ల గ్రూప్ సభ్యులు పెన్నులు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో "కోరుట్ల శ్రీనివాసులు సమన్వయ కమిటీ" సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు ఈ వచ్చే నెల రోజుల



సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత విద్యలు అభ్యసించడానికి తొలిమెట్టు,కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, ఎలాంటి సందేహాలు ఉన్న ఆచార్య బృందంతో ఎప్పటికప్పుడు విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని చెప్పడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య బృందం మరియు శ్రీనివాసుల బృందం నీలి శ్రీనివాస్ గారు, పోతుగంటి శ్రీనివాస్ గారు, మునిగాల శ్రీనివాస్ గారు, వడ్నాల శ్రీనివాస్ గారు, దుబాయ్ శ్రీనివాస్ గారు, వెలువాయి శ్రీనివాస్ గారు, తుమ్మనపల్లి శ్రీనివాస్ గారు,పాల్గొనడం జరిగింది."ఏకనామం సదా ప్రియం" అనే నానుడిని నిజం చేసిన "శ్రీనివాసులు" నామం ఒక కొత్త ఒరవడి అని కోరుట్ల ప్రజలు చర్చించుకోవడం ఒక కొత్త పరిణామం.

## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు.. చల్లా కృష్ణ , మిత్ర బృందం..

ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-

ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం కాలనీ కి చెందిన సైకిల్ షాపు సాయబ్ మనవరాలు వివాహ వేడుకకు కాంగ్రెస్ నేత చల్లా కృష్ణ అన్న & టీమ్ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వెండి పట్టీలను బహుకరించారు.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## పలు శుభకార్యాలలో ఆశీర్వచనాలు..::చల్లా కృష్ణ .



ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-

ఖమ్మం నగరంలోని 59వ డివిజన్లో గల ఇందిరమ్మ గృహ సముదాయంలో డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత మహేష్ సోదరి గృహప్రవేశం వేడుక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత కృష్ణ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు..

# అంతర్గాం తాహాసిల్దార్ ఔదార్యం:

- నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ:
- అంగన్వాడి కేంద్రంలో పిల్లల మధ్య పెళ్లిరోజు వేడుకలు:

కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం: ఫిబ్రవరి 25:)

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో అంతర్గాం తాహాసిల్దార్ తూము రవీందర్ పటేల్ - ఉమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని అంతర్గాం తాహాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ మురుమూరు గ్రామపంచాయతీలో గల గొర్రె లావణ్య- రవి, జక్కుల స్వప్న- వెంకటేష్ అనె నిరుపేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మురుమూరు గ్రామంలోని పాతాళేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయానికి 25 కిలోల బియ్యం బ్యాగును ఆలయ పూజారి కమ్మల




సత్యనారాయణ శర్మకు అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాహాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ.... తమ పెళ్లి రోజు పర్వదినాన్ని పురస్కరించుకొని తన వంతుగా మండల కేంద్రంలో పుణ్య కార్యక్రమములో భాగంగా నిరుపేద కుటుంబాలకు, పుణ్య కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాల్లో భాగంగా పాతాళేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి 25 కిలోల బియ్యం బ్యాగు పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా అంతర్గాం మండలాన్ని తన వంతు ప్రయత్నం గా పై అధికారులతో మాట్లాడి మండలాన్ని అభివృద్ధి దిశగా



తీసుకు వెళ్లడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తానని, తాను మండలం లొ విధులు నిర్వర్తిస్తు ఉన్నంత వరకు మండలంలో ఎలాంటి సమస్య లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి కూడా తగిన న్యాయం చేస్తానని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు సహాయ సభ్య, చారీ టేబుల్ ట్రస్ట్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. అనంతరం ముర్ ముర్ మాడల్ అంగన్వాడి కేంద్రంలో పిల్లల మధ్య పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.

## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ

ఖమ్మం కరపత్రం ప్రతినిధి:-



మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురష్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్ధిస్తున్నానని పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలన్నారు. శివుని కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాన్ని, అష్టయిశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదాం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని శ్కైవ క్షేత్రాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, తదితర సదుపాయాలను కల్పించాలని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతారు కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తులుకు ఏ ఇబ్బందీ కలగకుండా స్వామి వారిని దర్శించుకునేలా చూడాలని నామ సూచించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కీ ఓటు వేసి గెలిపించాలని సిపిఎం హుజరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ కోరారు

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25

మంగళవారం రోజున హుజురాబాద్ మండల సిపిఎం కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగనున్న కరీంనగర్ -నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావేత్త అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వుట్కూరి కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయాం మేరకు హుజురాబాద్ మండల శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు , మండల పరిధిలో ఉన్న పట్టభద్రులైన ఓటర్లు అందరు కూడా తమరి యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేయాలని ,విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపుగా నాలుగు దశాబ్దాలుగా విద్య, ఉపాధి రంగాలపై సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు చేస్తూ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతారని అన్నారు.. శాసనమండలిలో విద్యా ఉపాధి అవకాశాలపై సంపూర్ణ చర్చలలో పాల్గొనే అవకాశం ఉందని.బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని రాష్ట్రస్థాయిలో సిపిఎం పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధాని మోడీ హామీలు మాటలకే పరిమితమైందని అన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బిజెపి మోడీ హామీ దేశంలో పెట్టుబడుదారులను కుబేరులను పెంచి పోషిస్తూ, పేద,మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతూ. ఇవల సమాజంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తు కులం, మతం పేర్లతో వైశామ్య లు సృష్టిస్తూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎప్పటికైనా రద్దు చేయాలని కుట్ర పన్నుతున్న బిజెపి పార్టీ అభ్యర్థులకు పట్టభద్రులు, మేధావులు ఓటుతో గుణపాఠం చెప్పాలని అన్నారు.

# విశ్వభారతి లో ఫేర్వెల్ హంగామా...

- అలరించిన విద్యార్థుల నృత్యాలు:
- ప్రతి ఒక్క విద్యార్థి జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి:
- చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్:





**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం:ఫిబ్రవరి 25**
విశ్వభారతి విద్యాసంస్థల ఫేర్వెల్ హంగామా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.స్థానిక విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అయినటువంటి నవోదయ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్, విశ్వభారతి హై స్కూల్ ,లోని పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి రాబోయే కొద్ది రోజులలో 10వ తరగతి పరీక్షలు రాసి బాహ్య ప్రపంచానికి పరిచయం కాబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ 9వ తరగతి విద్యార్థులు వారికి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.విశ్వ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ , సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ , ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ముందుగా చెర్మెన్ యాదగిరి గౌడ్ సరస్వతి దేవి చిత్ర పటానికి పుల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ.... వారి విద్యార్థి జీవితంలో జరిగిన మధుర క్షణాలను వారి ఫేవరెట్ టీచర్స్ ను గురించి మాట్లాడారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి గురువులకు, పాఠశాలకు ,వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తామని హామీ ఇచ్చారు... పదవ తరగతి విద్యార్థులు ఇప్పటివరకు వారికి చదువు చెప్పినందుకు గురువులకు కృతజ్ఞతా భావంతో గురువులను సత్కరిస్తు వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ కార్యక్రమ ముఖ్య అతిథి బందారపు యాదగిరి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పదవ తరగతి విద్యార్థులు బావి భారత జీవితంలో తమ తల్లిదండ్రులు కలలుగన్నట్లుగా ఉన్నత విజయాలను సాధించి మళ్లీ ఒక పది సంవత్సరాల తర్వాత ఇదే స్కూలుకు అతిథులుగా రావాలని సూచించారు..... విద్యార్థులందరూ జీవితం లో ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి దేశానికి సేవ చేసే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జులు జగన్ , మధుకర్, ఆశాలత , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25**

**జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్.**

జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా ఆధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యామ్ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వచ్చే నెల మార్చి 18,19 తేదీలలో ఢిల్లీలో జాతీయస్థాయిలో తెలంగాణ భవన్లో జరిగే మహిళా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 20 మంది ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33 శాతం లో 50% సబ్ కోట కల్పించాలని ప్రధానమైనటువంటి అంశం మీద ఈ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో కోరారు.మహిళలతో పాటు బీసీ అన్నదమ్ములు బీసీ సంఘాల్లో ఉన్నటువంటి బీసీ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమ కారుడు విఠల్,బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తిలత,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూపశ్యాం, ఓయూ జేఏసీ నాయకుడు మహిపాల్ యాదవ్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రమా ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కన్వీనర్ ఐల ప్రసన్న, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ ఐఐటి పాఠశాల లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు:

- క్రమశిక్షణ తో కూడిన చదువే రేపటి బంగారు భవిష్యత్తు కు నాంది:
- కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్:




**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: పాలకుర్తి: ఫిబ్రవరి 25:**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ పంచాయితీలోని ప్రముఖ పాఠశాల ఐన యూనివర్సల్ ఐఐటి పాఠశాల లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ హైస్కూల్లో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు పార్టీ ఇవ్వగా, ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంస్కృతిక,నృత్యాలు, ఫన్నీ గేమ్స్, పాటలు,చమత్కార ప్రశ్నలు అడగడం, ఉపన్యాసాలు ,మొదలైన కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో వారి అనుభవాలు గురు, శిష్యుల సంబంధం ,బంధవ్యాల, గురించి ఉపన్యాసాలలో వెల్లడించగా అందరి హృదయాలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ... పాఠశాలలో నేర్చిన చదువు, అనుభవం, క్రమ శిక్షణ ,వారి పై చదువులకు బాటలు వేస్తుందని ,భవనానికి పాఠశాల పునాది అని వారి అద్భుతమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు.

# శంకరపట్నంలో జోరుగా బిజెపి ప్రచారం..

- పార్టీ అధ్యక్షులు అనిల్...

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 25**




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో జోరుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్ ,మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి, టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్క కొమురయ్యకు మద్దతుగా బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో, మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,ఆయా గ్రామాల బిజెపి నాయకులు, పట్టభద్రుల ఓటర్లను కలిసి, బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పట్టభద్రులు టీచర్లు ఆకర్షితులై ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకే తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించేందుకు పట్టభద్రులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని ఆశాభావం అనిల్ వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు డబ్బుకు ఆత్మ అభిమానానికి జరుగుతున్న ఈ పోరులో ప్రతి ఒక్క పట్టభద్రుడు, గౌరవ అధ్యాపకులు సైతం బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి భూత్ ఇంచార్జులు రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, పలు గ్రామాల నాయకులు బిజిలి సారయ్య, కనకం సాగర్, పెసరి వీరార్జున్, బొజ్జ సాయి ప్రకాష్, బోడ తిరుపతి, మెడిశెట్టి రాజేష్, విజెందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ.

**నీరా కేఫ్ ను ఎత్తివేయడం దారుణం.సేఫ్టీ మొకులు అందించాలి**



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25**
జమ్మికుంట పట్టణంలోని (మడిపల్లి కూడలి)శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తాలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్ల గౌడ్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీర స్టాళ్లను హైదరాబాదులోని నక్లెస్ రోడ్ లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు విస్తరిస్తామని చేయలేకపోయినారు ఇప్పటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ లకు అన్యాయం చేసే విధంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి అట్టి ఆనవాళ్లు లేకుండా చేసే ప్రయత్నము చేస్తున్నారనీ వాపోయారు గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి నీరాకేఫ్ ఎలా ఎత్తివేస్తారని అన్నారు ఒకవేళ అదే జరిగినట్లయితే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు దీనిపై ఈ ప్రాంత మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తగు చర్యలు తీసుకొని జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ అన్ని కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు అలాగే సేఫ్టీ మొక్కులు అందిస్తావని చెప్పి ఇప్పటివరకు కూడా అందకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికే చాలామంది గౌడుల ప్రాణాలు కోల్పోయారని అంగవైకల్యంతో ఉన్నారని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సేఫ్టీ మొక్కులు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీపతికృష్ణ గౌడ్ నాగపురి రమేష్ గౌడ్, నాగపురి ప్రభాకర్ గౌడ్ ముక్కర విజయ్ గౌడ్ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటేయండి:

ప్రభుత్వ సలహాదారు హార్కార వేణుగోపాల్ రావ్ విస్తృత ప్రచారం:

**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి రామగుండం:ఫిబ్రవరి 25**



ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక సందర్బంగా రామగుండం నియోజకవర్గంలో పట్టుభద్రుల ను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ సలహాదారు హార్కార వేణుగోపాల్ రావ్ కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం పట్టణంలోని లిటిల్ సిటిజన్ స్కూల్ లో ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ సిటిజన్ స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు,సమ్మీరెడ్డి సలీం, కాంగ్రెస్ నాయకులు వాజీద్ ఖాన్,మొహమ్మద్ రహీమ్, నరేందర్,శ్యామ్, మురళి, జావేద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన డైరెక్టర్.

**కరపత్రం రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 25.**




జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ నీ మర్యాదపూర్వకంగా సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కలిశారు.
జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని మంగళవారం ఢిల్లీ లోని వారి కార్యాలయం నందు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బేగంపేటలో కరెంటు స్తంభాల ఏర్పాటు



**కరపత్రం రామగిరి ప్రతినిధి ఫిబ్రవరి 25.**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని బాపురావు పల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసినట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ తెలిపారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి గ్రామంలోని మధ్య స్తంభాలు విరిగిపోయే దశలో ఉన్న స్తంభాలు ఎక్స్టెన్షన్ స్తంభాల సమస్యని ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామానికి నలభై విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్,దాసరి శివ, చంద్రమౌళి చంద్రమౌళి ఇల్లందుల సంజీవ్, నర్సయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.